పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సంక్షేమ పథకాల కరపత్రాన్ని లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

గురజాల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో గడప గడపలో సంక్షేమం కనిపిస్తోందని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. మండలంలోని తేలుకుట్ల గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా శ్రీ పాటపాటేశ్వరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. పథకాలు అందించడంలో తాము రాజకీయాలు చేయబోమని కులాలు, మతాలు చూడబోమని అర్హత ఉంటే చాలు పథకాలు నేరుగా ఇంటికి వద్దకే వచ్చి అందిస్తామన్నారు. అర్హులుగా ఉండి నేటికి పథకాలు అందనివారు మధ్యవర్తులు, దళారులతో ప్రమేయం లేకుండా ధృవీకరణ పత్రాలతో నేరుగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లక్ష్యమన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లేందుకు యత్నిస్తున్నాయన్నారు. ప్రజలకు ఏమి కావాలో తెలుసుకుని వారి అవసరాలకు అనుగుణంగా పథకాలు అందించిన నాయకుడుగా వైఎస్ జగన్ నిలిచిపోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సైతం ప్రజలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించడం జరుగుతుందన్నారు. అన్ని స్థానాలను కైవసం చేసుకుని జగన్ సీఎంగా మరలా ప్రజలు ఆశీర్వదించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, మండల కన్వీనర్ గాంధీ, పట్టణ కన్వీనర్ అన్నారావు, నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి, తేలుకుట్ల సర్పంచ్ తగుళ్ల వెంకమ్మ లక్ష్మయ్య, వైస్ సర్పంచ్ సన్నల కోటేశ్వరమ్మ కొండలు, గురజాల మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తగుళ్ల పెద్ద పిచ్చయ్య, డి.ఎస్, వుడుముల శ్రీనివాసరెడ్డి, దుర్గెంపూడి రామిరెడ్డి, దొడ్డ నాగార్జునరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి అంజమ్మ, పుల్లారెడ్డి, రాఘవరెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు, దాసరి లక్ష్మయ్య, తదితరులున్నారు.

క్లుప్తంగా

గ్రామ సచివాలయాల్లో ఆధార్ సేవలు

గురజాల : ఆధార్ సంబంధిత సేవలన్నీ గ్రామ సచివాలయాల్లోనే అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి సూచించారు. మండలంలోని పులిపాడు-1 సచివాలయంలో శుక్రవారం ఆధార్ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆధార్ కార్డులో తప్పులు, ఒప్పులు, మార్పులు, చేర్పులు కోసం వచ్చిన వారి సమస్యలను పరిష్కరించేందుకు అదేవిధంగా పేర్లు తప్పులను, బయోడేటా వంటి తప్పులను సరిచేసుకునే అవకాశం వెసులుబాటు చేసినట్లు తెలిపారు. ఆధార్ కేంద్రాన్ని డీఎల్‌డీఓ గబ్రూనాయక్ పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, గుంటూరు రైల్వే బోర్డు కమిటీ మెంబర్ కొమ్మినేని రవిశంకర్, గ్రామ సర్పంచ్ కన్నెబోయిన సైదులు, తదితరులున్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కారెంపూడి: మండలంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని విద్యుత్తు శాఖ ఏఈ చేపూరి కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారెంపూడి విద్యుత్తు సబ్‌స్టేషన్, 33 కేవీ లైన్ల మరమ్మతుల నిమిత్తం విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏఈ పేర్కొన్నారు.

నేడు రాహుకేతువుకు ప్రత్యేక పూజలు

పిడుగురాళ్ల: పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులో ఉన్న నాగుల్ గుడిలో వేంచేసి యున్న అమావాస్యను పరస్కరించుకుని శనివారం రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు గుంటుపల్లి వెంకటేశ్వర శర్మ శుక్రవారం తెలిపారు. దేవాలయంలో ఉదయం 8 గంటల నుంచి రాహుకేతువుల పూజా కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

వేగంగా వెళ్తున్న లారీలను అడ్డుకున్న వ్యక్తులు

పిడుగురాళ్ల: వేగంగా వెళ్తున్న లారీలను మండలంలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు శుక్రవారం తెల్లవారుజామున తుమ్మలచెరువు గ్రామంలో నుంచి సిమెంట్ ఫ్యాక్టరీకి వెళ్లే దారిలో అడ్డుకున్నారు. దీంతో లారీలోని వ్యక్తులు 100 డయల్ చేసి వాహనాలను ఆపుతున్నారని ఫిర్యాదు చేశారు. పెట్రోలింగ్‌లో ఉన్న పట్టణ ఎస్ఐ షేక్ రబ్బాని ఖాన్ వాహనాలను నిలుపుద చేసిన ప్రాంతానికి చెరుకుని పరిశీలించారు. గ్రామంలో ఓవర్ స్పీడ్‌గా లారీలు వెళ్తున్నాయని తెలుసుకుని లారీలను ఆపారని తెలుసుకోని లారీల వారిని, అలాగే వాహనాలను ఆపుతున్న వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఎస్ఐ రబ్బాని ఖాన్ తెలిపారు.

ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయండి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

గురజాల : గురజాల మార్కెట్ యార్డు చైర్మన్, వైఎస్ చైర్మన్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సూచించారు. స్థానిక గురజాల మార్కెట్ యార్డును శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో 23వ తేదీన జరుగు ప్రమాణ స్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు అందరూ విచ్చేయుచున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ పాలన అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కలకండ అంద్రెయ్య, వైస్ చైర్మన్ తగుళ్ల పెద్ద పిచ్చయ్య, మండల కన్వీనర్ గాంధీ, పట్టణ కన్వీనర్ అన్నారావు, కె రవిశంకర్,షేక్ పీర్ అహ్మద్, చలవాది నారాయణ, మాచర్ల బాబు,తదితరులున్నారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

సత్తెనపల్లి: మహిళ న్యాయవాది పై జరిగిన దాడికి నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించారు. కాకినాడ బార్ అసోసియేషన్‌కు చెందిన మహిళ న్యాయవాది పై డి అన్నపూర్ణ పై జరిగిన దాడికి నిరసనగా విధులు బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి చెప్పారు. దాడికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులున్నారు.

లంకెలకూరపాడులో ఫ్యామిలీ డాక్టర్

లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): ఇంటింట వైద్యం ఫ్యామిలీ డాక్టర్ విధానమని పీహెచ్‌సీ వైద్యాధికారి పీ.రమాదేవి చెప్పారు. మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా 126 మందికి వైద్య సేవలందించారు. అవసరమైన వారికి రక్తపరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి వద్దకు వెళ్లి మెరుగైన వైద్యసేవలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో వైద్యుడు వి.సూర్యప్రకాశరావు, ఎమ్ఎల్‌హెచ్‌పీ మనుతేజ, డీఈఓ రవితేజ, సూపర్‌వైజర్లు పీటర్ డానియేన్, భవానికుమారి, జోస్పిన్‌రాణి, నాగమల్లేశ్వరరావు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా సంజీవరావు



దుర్గి: మండల పరిధిలోని ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షణకు మండల ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ నియమించారు. దుర్గి మండలానికి కె సంజీవరావు మండల ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. శుక్రవారం ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రస్తుతం నవోదయం పథకం కో ఆర్డినేటర్‌గా పనిచేస్తున్నారు. నవోదయం పథకం అమలులో ప్రత్యేక గుర్తింపును పొందారు. గతంలో ఇక్కడ పనిచేసిన గబ్రునాయక్ మాచర్ల మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు మాట్లాడుతూ మండల అభివృద్ధికి స్థానిక అధికారులు, ప్రభుత్వ పథకాలను పేదలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సంజీవరావును ఎంపీడీఓ గుప్తా, పంచాయితీ రాజ్ ఎఈ వెలుగొండ రెడ్డి, హౌసింగ్ ఎఈ రాణి, ఎఓ శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజు తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

మంచికల్లులో చోరీ



దొంగలు పగలకొట్టిన బీరువా

రెంటచింతల: మండలంలోని మంచికల్లు గ్రామానికి చెందిన ఈ నెల 18న సాయంత్రం 4గ్గంటలకు వెన్నా లింగమ్మ భర్త వెంకటరెడ్డి (లేటు) తన మని మనవరాలి పుట్టినరోజు ఫంక్షన్‌కు 7వ మైలు వెళ్లగా దొంగలు తన ఇంటిని చోరీ చేసినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. 19వ తేదీ రాత్రి ఇంటికి వచ్చి చూడగా దొంగలు ఇంటి తాళాలు, ఇంట్లోని బీరువాను పగలకొట్టి మూడు సవర్ల బంగారపు నాంతాడు, మరో మూడు సవర్ల బంగారపు చంద్రహారం, రూ. 70వేల నగదు దొంగిలించినట్లుగా తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 2,14,000 ఉంటుందని పేర్కొన్నారు. పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ది కొండవీటి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాసు

పిడుగురాళ్ల: దీ కొండవీటి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ ముందుకు నడేపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దీ కొండవీటి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వెన్నా శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ప్రెసిడెంట్ గాదె అనంత రామిరెడ్డి, మాజీ సెక్రటరీ తియ్యగూరు వెంకటరెడ్డి, మాజీ జాయింట్ సెక్రటరీ బీరవల్లి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ట్రెజరరీ మట్టారెడ్డి, గౌరవ అధ్యక్షులు ముత్తారెడ్డి, గంగాయమ్మ, వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, దీ కొండవీటి రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పందిటిరామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కామిరెడ్డి కృష్ణారెడ్డి, సెక్రటరీ పుణ్యాల చంద్రశేఖర్‌రెడ్డి, జాయింట్‌సెక్రటరీ వల్లెం మల్లిఖార్జునరెడ్డి, ట్రెజరర్ పుణ్యాల వీరారెడ్డి పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

తహసీల్దార్ భవానిశంకర్

ముప్పాళ్ళ: ఈ నెల 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లోను నిర్వహించి విజయవంతం చేయాలని తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్ తెలిపారు. స్థానిక ఆర్బీకేలోని సమావేశ మందిరంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పై బూత్‌లెవల్ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల దినోత్సవం నిర్వహించాలన్నారు. అందులో సీనియర్ సిటిజన్స్ హాజరయ్యేలా చూడాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు నూతన ఓటు నమోదు చేయాలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మీప్రసాదు, ఇన్‌చార్జ్ ఆర్ఐ ఆంజనేయులు, ఆయా గ్రామాల బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

హోరాహోరీగా సాగిన ఎడ్ల బలప్రదర్శన



బండ లాగుడు పందెంలో పాల్గొన్న ఎడ్ల జత

దుర్గి: వీరబ్రహ్మేంద్ర స్వామి తిరునాళ్ల సందర్భంగా మండల కేంద్రమైన దుర్గిలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఒంగోలు జాతి పశు బల ప్రదర్శన హోరాహోరీగా తలపడ్డాయి. శుక్రవారం నాలుగు పళ్ళ విభాగంలో పాల్గొన్న బండలాడుగు పందెంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎడ్లలో ప్రథమ స్థానాన్ని ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాల ముప్పాల గ్రామానికి చెందిన పుచ్చకాయల శషాద్రి చౌదరికి చెందిన ఎడ్ల జత పది నిమిషాల్లో 5100 అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతిని కై వసం చేసుకున్నాయి. ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన వల్లభనేని మోహన్‌రావు ఎడ్ల జత 4500 దూరాన్ని లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. పల్నాడు జిల్లా చాగంటి వారి పాలెంకు చెందిన శ్రీరామ్ యాదవ్ శ్రీకాంత్ యాదవ్ ఎడ్ల జత 3387 దూరాన్ని లాగి మూడోస్థానంలో పల్నాడు జిల్లా క్రోసూరు మండలం వుయ్యందన గ్రామానికి చెందిన ఎస్ వీరబ్రహ్మం నాయుడు ఎడ్లు 3310 అడుగుల దూరాన్ని లాగి నాలుగో స్థానంలో నిలిచాయి. పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బి వీరబ్రహ్మం ఎడ్ల జత 3300 అడుగులు దూరాన్ని, అదే దూరాన్ని పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం గాజులు పాలెం గ్రామానికి చెందిన ఒంగోలు సతీష్ నాయుడు ఎడ్లజత ఇరు జతలు 5వ స్థానంలో నిలిచాయి. ఈ విభాగంలో మొత్తం 11 ఎడ్ల జతలకు బహుమతులు ప్రధానం చేశారు. పోటీలో పాల్గొనేందుకు వచ్చిన పశుపోషకులకు స్థానిక గంగమ్మ గుడి ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పశు బలప్రదర్శన రెఫరీగా కూడా శ్రీను వ్యవహరించారు. చుట్టుప్రక్కల గ్రామాల రైతు సోదరులు పశు పోషకల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలి



నకరికల్లు: సకాలంలో ఇళ్లు నిర్మించుకుంటే చెల్లింపులు కూడా త్వరితగతిన పూర్తి అవుతాయని ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి. బాలూనాయక్ అన్నారు. మండలంలోని చల్లగుండ్ల గ్రామంలో నిర్మాణదశగా ఉన్న గృహనిర్మాణ పథకంలోని గృహాలను శుక్రవారం పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలు చేపట్టడంలో జాప్యానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులకు బిల్లులు సకాలంలో వస్తాయని, దశల వారీగా సంభదిత పత్రాలను అందజేసి బిల్లులు వస్తాయన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ షేక్ రసూల్ ,సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ కార్డు దారులందరికి ఉపాధి పనులు



పని ప్రదేశంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్

నకరికల్లు: ఉపాధి కూలీలకు శ్రమకు తగిన వేతనం వచ్చేలా పని కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గంగవరపు జోసఫ్‌కుమార్ తెలిపారు. నకరికల్లులో చేపడుతున్న ఉపాధి పనులను శుక్రవారం పర్యవేక్షించారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఉదయం 7 గంటల కల్లా పని ప్రదేశానికి చేరుకుని ఇచ్చిన టార్గెట్ మేరకు పనిచేస్తే రోజుకు రూ. 250ల కూలీ వస్తుందన్నారు. కొలతల ప్రకారం పని చేస్తే శ్రమకు తగిన వేతనం లభిస్తోందని అన్నారు. మేట్‌లు ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ గ్రామంలోని జాబ్ కార్డుల వారందరికి పని కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, ఏపీఓ ప్రసాద్, టీఏలు, ఈసీలు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో సామాజిక తనిఖీలకు రికార్డులు అందజేత



రికార్డులు అందించేందుకు సిద్ధం చేస్తున్న సిబ్బంది

సత్తెనపల్లి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సామాజిక తనిఖీల నిమిత్తం రికార్డులను అందజేసినట్లు ఎంపీడీఓ జీవీ సత్య నారాయణ చెప్పారు. శుక్రవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ పున్నపు నాయుడు, వారి బృందానికి రికార్డులను అందించామన్నారు. ఉపాధి హామీ పథకంలో సత్తెనపల్లి మండలానికి సంబంధించి 2020-21లో రూ.7,48,35,000 లకు పనులు జరిగాయని, దీనిలో మెటీరియల్ నిమిత్తం రూ.7,29,91,000 ఖర్చు చేశారన్నారు. 2021-22లో రూ.8,71, 53,000 లకు పనులు జరిగాయన్నారు. శనివారం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి అనంతరం గ్రామాల్లో తనిఖీలకు వెళ్తారన్నారు. ఆయనతోపాటు ఏపీఓ వెంకట నారాయణ, సిబ్బంది ఉన్నారు.

సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్

నకరికల్లు: హిందూ, ముస్లీం ఐక్యత కోసం, స్వాతంత్ర్య భారతావని కోసం పోరాటం చేసిన యోధుడు ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ అని వక్తలు కొనియాడారు. స్వాతంత్ర్య సమర యోధుడు, భారత రత్న, సరిహద్దు గాంధీగా పేరు గాంచిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ వర్ధంతిని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ పలు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నకరికల్లులో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి భారతదేశం పేషావర్‌లోని జన్మించిన అబ్దుల్ గఫార్ ఖాన్ మహాత్మాగాంధీతో పాటు ఎన్నో ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా 1929లో ప్రతి ఘటణ ఉద్యమాన్ని స్థాపించారన్నారు. విభజన సమయంలోను హిందూ ముస్లిం ఐక్యత కోసం పాటుబడిన సమైక్యవాది గఫర్ ఖాన్ అని అన్నారు. స్వరూప సిద్ధాంతాలకు మహాత్మాగాంధీతో కలిసి సన్నిహిత స్నేహం ఏర్పడిన కారణంగా సరిహద్దు గాంధీగా పేరుగాంచారన్నారు. ముస్లిం అసోసియేషన్ జిల్లా కార్యదర్శి షేక్ సైదా, పీడీఎం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, కరాలపాటి సైదావలి, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతిన బైపాస్ జాతికి అంకితం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



బైపాస్ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి రోజున పిడుగురాళ్ల బైపాస్ రోడ్డును ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నట్లు గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా బైపాస్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జిని పరిశీలించారు. క్యూబ్ హైవే లిమిటెడ్ ప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం సమావేశంలో మాట్లాడుతూ.. క్యూబ్ హైవే వారు మార్చి 10వ తేదీ నాటికి బైపాస్ నిర్మాణం పూర్తి చేసి, 15వ తేదీ నుంచి ట్రైల్ రన్ నిర్వహిస్తామన్నారు. అందుకే పిడుగురాళ్ల పట్టణానికి బైపాస్ నిర్మాణం గతంలో శాపంగా మారింది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని రావడంతోపాటు అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ బైపాస్ రోడ్డు నిర్మాణంపై దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. నిర్మాణం వ్యయం పెరగడంతో సుమారు రూ. 30 కోట్ల వరకు ప్రభుత్వం గుత్తేదారులకు చెల్లించాల్సి ఉండగా, ఆ మొత్తాన్ని కూడా గుత్తె దారుడే భరాయించాలని, టోల్ ఫీజు సుమారు 20 ఏళ్ల వరకు టోల్ ద్వారా వాటిని తిరిగి పొందే విధంగా జీఓను కూడా అందించి నిర్మాణ పనులను వేగవంతం చేయడం జరిగిందన్నారు. తాను కూడా పలుమార్లు ఆర్‌అండ్‌బి కమిషనర్‌కు సమస్యను పరిష్కరించే విధంగా మాట్లాడడం జరిగిందన్నారు. పిడుగురాళ్ల పట్టణానికి ట్రాఫిక్ సమస్య పెద్ద శాపంగా మారిందని, ఈ బైపాస్‌రోడ్డు పూర్తి అయితే శాశ్వతంగా పిడుగురాళ్ల పట్టణానికి ట్రాఫిక్ సమస్య తీరుస్తామన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14వ తేదీన బైపాస్ రోడ్డును ప్రారంభించి జాతికి అంకితం చేస్తామన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కన్న కలలను అద్దంకి నార్కెట్‌పల్లి హైవే నిర్మాణ ఏర్పాటు చేశారు. అందులో పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు సమస్యగా మారింది. ఈ బైపాస్‌రోడ్డు పూర్తి అయితే మహానేత కలలు పూర్తి చేసి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 14వ తేదీన పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభిస్తామన్నారు. అలాగే పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులు కూడా చేశామని, మసీద్ సెంటర్ నుంచి పై సెంటర్ వరకు 10.5 మీటర్ల వరకు రోడ్డు విస్తరణ చేసేందుకు షాపు యజమానులతో మాట్లాడడం జరిగిందని, వచ్చే ఆదివారం మరో దఫా వారితో చర్చించి ఈ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, సీనియర్ నాయకులు యల్లారావు, ఎస్సీ సెల్ పట్టణ కన్వీనర్ కాలే మాణిక్యరావు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఎండీ గఫార్, కౌన్సిలర్ పసుపులేటి ఆనంద్, సంద్యాల ఆంజనేయులు, అన్నెం బంగారురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వర రెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీపీ సాతులూరి బాబు, గొట్టెముక్కల పవన్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అధికంగా పురుగు మందులు వాడరాదు

వ్యవసాయాధికారిణి సంధ్యారాణి



సిబ్బందికి సూచనలు ఇస్తున్న వ్యవసాయాధికారిణి సంధ్యారాణి

గురజాల : రైతులు అధికంగా పురుగు మందులు వాడరాదని వ్యవసాయ శాఖ అధికారిణి బి సంధ్యారాణి సూచించారు. మండలంలోని చర్లగుడిపాడు గ్రామంలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి నాటు వేయు సమయంలో చదరపు మీటరుకు 44 కుదుళ్లు ఉండే విధంగా నాటాలన్నారు. రైతులకు వరి నాట్లు ఏవిదంగా వేయాలనే అంశాన్ని క్షేత్రస్థాయిలో చూపించారు. సూడోమోనాస్ లాంటి జీవ శిలీంద్రం చేత విత్తన శుద్ధి విధానాన్ని చేసి రైతులకు చూపించారు. మానవునిపై పురుగు మందుల ప్రభావం ఏ విధంగా పడుతుంది అన్న విషయాన్ని చిత్రపటం ద్వారా అవగాహన కల్పిస్తూ రైతులకు సూచించారు. రైతులు స్వయంగా నిర్ణయాలు తీసుకునే విధంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా తయారు చేయడం జరుగుతుందన్నారు. రైతులను శాస్త్రవేత్తలను చేసే విధంగా వారిలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి కబ్బడీ పోటీలకు విద్యార్థినుల ఎంపిక



బి. సౌజన్య



ఎం. రవిత్రేణి

పిడుగురాళ్లరూరల్: రాష్ట్ర స్థాయి కబ్బడీ పోటీలకు జూలకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకాయమ్మ తెలిపారు. నర్సరావుపేట విక్టరీ దీప్తి కాలేజీలో ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల కబ్బడీ పోటీలను నిర్వహించారు. ఇందులో జిల్లా జట్టు ఎంపికలో గుంటూరు జిల్లా బాలికల జట్టుకు బి. సౌజన్య, ఎం. రవిత్రేణిలు ఎంపికయ్యారన్నారు. వీరు విశాఖపట్నం జిల్లాల్లోని అనాకపల్లి మండలంలోని అంకుపాలెంలో ఈ నెల 25,26,27 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి కబ్బడీ పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. వీరు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

గ్రామాల్లో ఉపాధి పనులు చేపట్టాలి

పీడీ జోసఫ్ కుమార్



సిబ్బందితో మాట్లాడుతున్న పీడీ జోసఫ్ కుమార్, ఏపీడీ సురేంద్ర

మాచర్ల రూరల్: ప్రతి ఒక్కరికి ప్రతి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులు కల్పించేలా ఉపాధి సిబ్బంది తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నీ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, ముఖ్యంగా వలసల నివారణకు తగు కార్యాచరణ రూపొందించి అర్హులందరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవిలో ఏ ఒక్కరూ వలసలు పోకుండా అందరికీ పనులు కల్పించేలా మనందరం పనిచేద్దామన్నారు. అంచనాలు రూపొందించిన పనులను సకాలంలో పూర్తిచేసేలా పక్కా ప్రణాళికతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎపిడి సురేంద్రకుమార్, ఎపిఓ నాగ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

మండల ప్రత్యేకాధికారి మురళి



నీలేశ్వరపాలెంలో గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి మురళి

అచ్చంపేట: జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ఐ.మురళి లబ్ధిదారులకు సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి అయిన ఐ.మురళి శుక్రవారం మండల ప్రత్యేకాధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ప్రత్యేకాధికారిగా ఉన్న సీహెచ్ ఆంజనేయులు బదిలీపై వెళ్లారు. చార్జి తీసుకున్న వెంటనే మండలంలోని నీలేశ్వరపాలెంలోని జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. వెంటనే విద్యుత్, రోడ్లు, నీరు, డ్రైనేజీ తదితర సదుపాయాలను సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలను చేపట్టి త్వరితగతిని పూర్తిచేయాలని సూచించారు. దశలవారీగా ఎప్పటికప్పుడు బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏడీఈ వి.హనుమంతరావు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వినోద్, పంచాయతీరాజ్ ఏఈ శేషప్పయ్య తదితరులు పాల్గొన్నారు.